HR14-1-3 TE

# లోకమునకొక ప్రారంభమున్నదని సైన్స్ కనుగొన్నది - భాగం 3

అనౌన్సర్: ఈ రోజు జాన్ ఆంకెర్ బర్గ్ షోలో జగత్తు కొక ప్రారంభ మున్నదని సైన్సు కనుగున్నది. దీనిలోపల దాగిఉన్న అంశాలు ఏమిటి? ఆదియందు దేవుడు భూమ్యాకాశములను సృజించెననే వాక్యం (ఆదికాండం 1:1), సైన్సు కనుగున్న దానిని మనకు తెలుపుతున్నదా? ఖగోళ శాస్త్రజ్ఞుడు జార్జ్ స్మూట్ , "జగత్తుకు ప్రారంభమున్నదనే సాక్ష్యాదారాలను కనుగున్నామని చెబుతూ" అప్పుడు మాకు దేవుని చూచినట్లు అనిపించిందని అన్నాడు.

సృష్టి నేపద్యంలోని కాంతిని కనుగొని నోబెల్ బహుమతిని పొందిన ఆర్నాల్డ్ పెంజియాస్ దీన్ని వివరించాడు. "ఖగోళ శాస్త్రం ఒక ప్రత్యేక సంఘటనను చూపిస్తున్నది. శూన్యంలోనుండి సృష్టించబడిన జగత్తు, దీనిలో ప్రాణులు నివసించేందుకు కావలసిన సున్నితమైన వాతావరణం సృష్టించబడి యున్నది. అసాధారణ ప్రణాళిక దీనిలో యున్నదని మనం చెప్పవచ్చు".

ఖగోళ శాస్త్రజ్ఞుడు జార్జ్ గ్రీస్ స్టైన్ వ్రాసిన పుస్తకములో, "ఆశించకుండా, అకస్మాత్తుగా, ఏదో ఒక అద్భుత శక్తి ఉన్నదనే శాస్త్రీయ శాక్ష్యాదారాలను మనం కనుగొనడం నిజంగా సాధ్యమౌతుందా?" అని ప్రశ్నించాడు.

అయితే స్టీఫెన్ హాకింగ్ మాత్రం, "మనలాంటి జీవుల్ని సృష్టించేందుకే దేవుడీ జగత్తును చేసాడనడం తప్పించి, ఇదెందుకిలా ప్రారంభమయిందో చెప్పేందుకు మరొక కారణం చెప్పలేము" అన్నాడు.

ఈనాటి మన అతిథి, ఖగోళ శాస్త్రంలో Toronto విశ్వవిధ్యాలయంలో Ph.D పట్టా పుచ్చుకున్న డా. హూగ్ రోస్స్, ఈయన డాక్టరేట్ తర్వాత ఆయన రీసర్చ్ కూడా ముగించాడు. ఇటీవల Navigating Genesis తో పాటు ఆయన అనేక్ పుస్తకాలు వ్రాసారు. మిమ్మల్ని ఆహ్వానిస్తున్నాం.

*****

డా. జాస్ ఆంకర్ బర్గ్: : మా ప్రోగ్రాముకు ఆహ్వానిస్తున్నాం. ఈ రోజొక చక్కని అంశాన్ని చర్చిస్తున్నాం. ప్రజలను ఎల్లప్పుడూ భ్రమింప జేసే, బైబిలుకూ సైన్సు సాక్ష్యాదారాలకు ఉన్న సంభందమనే అంశాన్ని గురించి ఈ కార్యక్రమంలో డా. హూగ్ రోస్ నేడు మాట్లాడబోతున్నారు. ఈనాడు సైన్సు మనకు చూపిస్తున్న కొన్ని అద్భుతమైన దృశ్యాలను ఈ రోజు మేము మీకు చూపించబోతున్నాము. హూగ్, అనేక కారణాలను బట్టి దేవుడు అదికన్దములో ఆ వివరాలను తెలిపాడు. నాకు వయసు పైబడుతున్న కొలదీ బైబిలులో దేవుడు ఉంచిన సంగతులు నాకెంతో ఆశ్చర్యాన్ని కలిగిస్తున్నాయి. భూగోళ శాస్త్రజ్ఞులైన మీకు ఆదికాండం ఒకటిలో విభ్రాంతి కలిగించిన సంగతులను గురించి క్లుప్తంగా చెప్పండి.

డా. హాగ్ రాస్ చూడండి, "ఆదియందు దేవుడు భూమ్యాకాశములను సృజించేననే" మొదటి వచనం నన్నెంతగానో ఆశ్చర్య పరచింది- సమస్త మూల పదార్ధములు, శక్తి రోదసి, కాలములు, విశాల విశ్వాన్ని మించి ఒక వ్యక్తి వలన ప్రారంభ మయ్యాయని ఇది తెలుపుతున్నది. కనుక మోదట్లోనే సమస్తాన్ని సృష్టించిన దేవుని మీరు ఇక్కడ చూస్తున్నారు. ఆ తరువాత భూమి ఉపరితలాన్ని గురించి చెప్పబడింది. దైవాత్మ జలములపైన అల్లాడుచుండెననగా, భూమి ఉపరితలముపై జలములు కమ్ముకుని ఉన్నాయన్నమాట. జలములపై చీకటి కమ్మియున్నది. సృష్టి ప్రారంభ స్థితి ఇదేనని ఈనాడు భూగోళ శాస్త్రజ్ఞులమైన మేము కనుగున్నాము. మహా

సముద్రమున్నదని, సూర్య చంద్ర నక్ష్యత్రాల కాంతిని చొరనివ్వని మందమైన మేఘ పోరా యున్నదని కనుగొన్నాం.

డా. జాస్ ఆంకర్ బర్గ్: : 1920, 30, 40 సంవత్సరాల వరకు ఖగోళ శాస్త్రజ్ఞులైన మీరు మొదటి అంశాన్ని గానీ రెండవ అంశాన్ని గానీ నమ్మలెదుకదా?

డా. హాగ్ రాస్ నమ్మలేదు, అనగా 19 వ శతాబ్దంలో జగత్తు ప్రారంభం లేకుండా నిత్యంగా యున్నదనీ, అప్పటినుండి ఇదెంతమాత్రం మారలేదనీ తలంచేవారు. నేడు దీనికి ప్రారంభ మున్నదని గ్రహించాం. బిలియనుల ఏళ్ళ క్రితపు ప్రారంభాన్ని గురించే మాట్లాడుతున్నాం. మునుపు ప్రజలనుకుంటునట్లు Quadrillion ల గురించి కాదు కనుక జీవ చరిత్రకు Darwin సిద్ధాంతం సరినది కాదు. దీనినే ఆరు రోజుల్లో మనం చూస్తున్నాం. ఔను ఆరు రోజులు పరిస్థితులు మారిపోతున్నాయి. ఐతే మార్పు లన్నిటినీ చేస్తున్నది దేవుడే. ఇక్కడ, సహజ మార్పులనే కాకుండా మానవాళి ఉపయోగార్థం, రకరకాల జీవరాసులను అద్భుత రీతిలో ఈ భూమిపైన సృష్టిస్తూ ఉన్నాడు.

డా. జాస్ ఆంకర్ బర్గ్: : ఒకటవ వచనం, రెండవ వచనం మనకు సృష్టి కార్యాన్ని గురించి తెలుపుతున్నది. 'BARA' అనగా దేవుడు సృష్టించాడు. సరే ఇది మొదటి అధ్యాయంలో మూడుసార్లు మాత్రం వాడబడింది. సృష్టిలో ఇతర అంశాల్ని చూపుతూ దేవుడు మరో క్రియా పదాన్నెందుకు వాడాడు?

డా. హాగ్ రాస్ చూడండీ, 'BARA' అనగా 'సృష్టించుట' అని అర్థం. మునుపెన్నడూ లేని సరికొత్త దానిని దేవుడు సృష్టించి లోకం లోనికి తీసుకువస్తున్నాడు. దేవుడు ఈ లోకాన్నీ, సర్వ జగత్తునూ మొదటిసారిగా సృష్టిస్తున్నాడు. ఇదే జగత్తు సృష్టి. ఐదవదినమున, సరికొత్త జీవులను మనకు పరిచయం చేస్తున్నాడు. శరీరమున్న జీవులే కాదు, శరీరము, ఆత్మ కలిగిన ఉన్నత జాతి జంతువులు, ఆరవదినమున శరీరం, ఆత్మ,

మనసు ఉన్న ఒకే ఒక జీవి గురించిన అంశం. ముక్యంగా, ఈ ఉన్నత జాతి జంతువులు, ఉన్నత జాతి జీవులకు అనగా మనకు ఉపయోగ పడేలా సృష్టించ బడినాయి. ఐతే మనం ఉన్నత శక్తితో అనగా దేవునితో సంభందాన్ని కలిగి ఉండగలం.

డా. జాస్ ఆంకర్ బర్గ్: : సరే, నాలుగవ దినాన సూర్య చంద్ర నక్ష్యత్రాలను చేసినప్పుడు దేవుడు 'BARA' ను వాడలేదు. ఎందుకు?

డా. హ్యూగ్ రాస్ ఏందుంటే , వస్తూ రూపంలో ఇతర మైనని మొదటనుంచి ఉన్నాయి . ఉదాహరణకు నక్షత్రాలను, వాయు పదార్దాలతో చేయబడ్డాయి ఇది కొత్త కాదు , మొదటి నుం చి ఉన్నదే దేవుడు రూపకల్పన చేసిన మనం నక్షత్రలు, సూర్యుని వంటి ఇతర నక్షత్రాలను కూడా సృష్టిచాడు ముందె ఉన్న మూలదార్ధల లోంచి రూపకల్పనచేసి సృష్టిం చే ందుకు ఆసా అనే పదం వాడబడుతుంది, ఆయన కోరిన విధంగా అధ్భుతరీతిలోదాన్ని చేసారు.

డా. జాస్ ఆంకర్ బర్గ్: : ఔను. కాలనిర్ణయక్రమంలో, అవరుసలో సూర్యుడు, చంద్ర నక్షత్రలు , దేవుడు భూమ్యాకాశములను సృష్టించినప్పటి నుండి, సృష్టి ప్రారంభమైనప్పటి నుండి ఉన్నాయి ఇక్కడ ఇతర నక్షత్రలు అభివృద్ధి చెందుతున్నాయి గాని,సృష్టిప్రారంభదీన్లో నుండే సూర్యుడు నిలిచి ఉన్నాడు

డా. హ్యూగ్ రాస్ సూర్యుడు ఉన్నాడు , గ్రహాలు కూడా ఉన్నాయి ఐతే ఇప్పుడు వాతావరణం లొంచిసూర్యుని వెలుగు వెలుపలికి వస్తూంది కనుక మొదటి రోజున, వెలుగు చొరనివ్వాసి మందమైనవాతావరణమార్చాడు ఈ

సంగతి యోబు 38 లో స్పష్టంగా, మొదటి రోజున దేవుడు సముద్రమును మేఘాల తో కప్పి నల్లగా చేసాడని వ్రాయబడింది.

సముద్ర జలము ఎందుకు నల్లగా ఉన్నదో యోబు ౩8 స్పష్టంగా చేప్పు తున్నది.

డా. జాస్ ఆంకర్ బర్గ్: : హెబ్రీ బాషలో మొదట వచనం , రెండవ వచనం, మన భూమిని గురించిపరిశీలించక ముందె భూమ్యాకాశములు స్పష్టించ బడినాయనే అంశాన్ని స్పష్టంగా తెలుపుతున్నాయి

డా. హూగ్ రాస్ ఔను. ఇక్కడ వరుస క్రమం ప్రకారం, మొదట దేవుడు జగత్తును సృష్టించాడని ఉన్నది. తర్వాత భూమిని సృష్టించాడు. తరువాత జలములపైన వెలుగు ఉదయించింది. కనుక ఆరురోజులకు ముందే, ఇక్కడ ఆదికాండం 1:1 నుండి వరుస క్రమం మొదలైంది.

డా. జాస్ ఆంకర్ బర్గ్: : మంచిది, దేవుడు చేస్తున్న సృష్టిని బట్టి, సైన్సు దీనిని వివరంగా చెప్తున్నది. శాస్త్రజ్ఞులు దీనిని అంగీకరిస్తున్నారని చూపించ బోతున్నాము. దేవుడీ గ్రహాన్ని ఎలా క్రమబద్ధీకరిస్తునాడో చూపిస్తాను. మా చక్కని డాక్యుమెంటరీ చిత్రం సృష్టివైపు ప్రయాణంలోంచి మేము చూపించబోతున్న ఈ మొదటి దృశ్యంలో భూమి ఎంత వేగంలో పరిభ్రమిస్తున్నదనే సంగతిని మీరు తెలుసుకోగలరు. తర్వాత మిమ్మల్ని ప్రశ్నలడుగుతాను. ప్రియులారా, గమనించండి. దేవుడు దేన్నీ రూపొందించాడు?

"సృష్టివైపుకు ప్రయాణం" దృశ్యం.

అనౌన్సర్: చంద్రుడు, ఎప్పుడైనా వచ్చే అష్టరాయిడులతో పాటు భూమికీ, సూర్యునికీ మధ్యలో, భూమికి దగ్గరలో లోపలివైపున మెర్కురీ, వీనసు గ్రహాలు వెలుపలివైపున మార్సు యున్నవి. మన దగ్గరి గ్రహమైన

వీనస్, మెర్క్యురీ వాలే సూర్యునికి దగ్గరా యుండుట వలన, సూర్యాకర్షణ శాక్తి దాని పరిబ్రమన వేగాన్నెంతగా తగ్గిస్తుందనగా అది సూర్యుని చుట్టూ తిరగడానికి 244 రోజులౌతుంది.

మన గ్రహం మొదట వెలుగు కనబడినంత కంటే నాలుగు రెట్లు నెమ్మదిగా తిరుగుతున్నది. భూమి పరిభ్రమణ వేగం మరికొంత పెరిగితే భూమిపైన జీవుల పరిస్థితి అల్లకల్లోలమౌతుందని శాస్త్రజ్ఞులు నిర్ణయించారు.

చంద్రునివలె మెర్క్యురీ వాతావరణం కూడా పలుచనిది కనుక దానిలోనుండి ఏమీ అరిగి పోనందున అష్ట్రోయిడులు, తోకచుక్కలు డీకొన్నా ఆ పురాతన కాలపు మరకలతో మెర్క్యురీ ఇంకా అలాగే నిలిచియున్నది. మేర్క్యురీలో ఉల్కల వలన పడిన గుంటలు అష్టరాయిడులు, తోకచుక్కలు గతంలో విపరీతముగా మన సమీప గ్రహాలను దీకోసేవని తెలియ జేస్తున్నవి. ఈ తీవ్రమైన దాడులు కేవలం మెర్క్యురీ పైననే కాక, వీనసు, మార్సు మరియు చంద్రునిపై కూడా జరిగాయి.

అదేవిదంగా, ఆదిమ భూమి కూడా ఈ తీవ్రమైన దాడికి గురయింది. భూమి మన్దమ్ అధికంగా ఉండటం ముక్య కారణం. ఈ తీవ్ర దాడుల వలన భూమిపై ఉష్ణోగ్రత పెరిగిపోయింది. భూమిలోని సముద్రాలు ఆవిరై, భూమిపై గుల్ల కరిగింది కనుక, ఆకాలంలో జీవుల మనుగడకు అవకాశంలేదు.

అధిక సంఖ్యలో మృత పరమాణు సముదాయం కలిసిపోగా దానిలోంచి భూమి వచ్చిందని దశాబ్దాలుగా శాస్త్రజ్ఞులు చెపుతున్నారు. దీనికి అనేక బిలియనుల ఏళ్ళు పట్టింది. ఐతే, గ్రహాలు డీ కొన్న తర్వాత చాలా త్వరగా కొద్ది మిలియనుల ఏళ్ళలో జీవం పుట్టిందని ఇప్పుడు రీసర్చులో తెలిసింది. అంతేకాక, మృత పరమాణు సముదాయమున్నట్లు సాక్ష్యం లేదు. అలా ఉన్నట్లయితే, దీని అవశేషాలు పురాతన బొగ్గు సంబందిత కెరోజిను, కార్బనుల వంటి వస్తువులో కనబడతాయని మనం ఆశించవచ్చు. భూమిపైన,

భూమిలోపల ఉన్న బొగ్గు సంబందిత వస్తువులన్నీ జీవులలోంచి కుళ్ళి నశించిన వస్తువులలోంచి వచ్చాయని తెలిసింది.

డా. జాస్ ఆంకర్ బర్గ్: : హ్యూగ్, ఈ దృశ్యంలో నాకు రెండు సంగతులు నన్నెంతో ఆకర్షించాయి. ఒకటి, భూమి పరిభ్రమణం వేరుగా వుంటే, విపత్తు సంభవిస్తుంది. రెండవది, ఆదిమ మృత పరమాణువులు లేవు. హైస్కూల్లో చదువుతున్నప్పుడు, గ్రామరు స్కూల్లో కూడా, ఆదిమ మృత పరమాణువులున్నాయని, జీవ పరిణామంలో జీవం పుట్టుకొచ్చిందనీ నేర్పించారు. అలాంటి సాక్ష్యాదారాలేవీ లేవని భూగోళ శాస్త్రజ్ఞులు చెబుతున్నారని మీరన్నారు. ఈ రెండిటిని గురించి చెప్పండి. భూమి పరిభ్రమణం, ఆదిమ మృత పరిమాణువులు లేకపోవడం.

డా. హాగ్ రాస్ చూడండి, గతంలో భూమి ఇంతకన్నా వేగంగా తిరుగు తుండేదని చిత్రంలో చూపించాను. బాక్టీరియాకు ప్ర్మాడంలేదు గానీ అది మనకు ప్రమాదకరం. కొన్ని బిలియనుల ఎల్ క్రితం అధిక వేగంతో భూమి తిరిగి యుంటే, వొరల తుఫానులు వస్తున్దేవన్న మాట. అనగా మనుష్యులు భూగ్రహంపైన ఒక్క స్థలంలో మాత్రమే ఉండగలిగే వారన్నమాట. భూగ్రహం మొత్తం నాగరికత ప్రభాలే అవకాశం లేదు. ఇప్పుడున్నంత కంటే గతంలో తుఫానుకు అనుకూలమైన పరిస్థితులు అధికంగా ఉండేవి. భూమి మరింత నెమ్మదిగా తిరుగుతున్నట్లైతే, ప్రస్తుతం కంటే పగలు మరింత వేడిగా, రాత్రి మరింత చల్లగా ఉండేది. మేము గమనించిన మరో అంశం, పరిభ్రమణ ఇరుసు సరిగ్గా 23. డిగ్రీలకు వంగడం గ్రహ్మ్నైన జీవం కొనసాగడానికి ఈ వంపు అవసరం. దేవుడు గ్రహ నాగరికతను కోరుతున్నాడు. చంద్రుని స్థానం వలన మనకు ఇరుసులో తగినంత వంపు లభించింది. ఇతర గ్రహాలూ ఇలా వణుకుతాయి. తగినంత కోణంలో వంగిన మన గ్రహం స్థిరంగా నిల్చుంటుంది.

డా. జాస్ ఆంకర్ బర్గ్: : రెండవదిగా మృత సముదాయం లేదని మీరు చెప్పారు. అలాగైతే పాఠ్యపుస్తకాలనెందుకు మార్చలేదు? జీవ పరిణామంలో వచ్చే జీవాన్ని అది తొలగించి వేస్తుందనా?

డా. హ్యూగ్ రాస్ సృష్టిలో ఆదిలో మృత పరమాణు సముదాయం లేదని ఖగోళ శాస్త్రజ్ఞులు ఇటీవలనే కనుగున్నారు. నేను డాక్యుమెంటరీలో చూపినట్లు. ISOTOPE సంతకాలను బట్టి దీనిని తెలుసుకోవడం ఒక కారణం. మన శరీరాల్లో Carbon 13 కంటే, Carbon 12 ఎక్కువగా ఉంది. ఇతర మూల పదార్థాలలో కూడా ఇలాంటి పొందిక లేమి ఉన్నది. జీవులు అభివృద్ధి చెందడానికి కావాల్సిన పరిస్థితులు ఇక్కడ లేవని మేము కనుగొన్నాం. దీనికి కారణం తెలిసింది. ఆదిమ భూమి కదలికలలో ఆక్సిజను ఉన్నట్లయితే, మృత పరమాణువులు రసాయనికంగా కలుసుకోవు. భూమి వాతావరణంలో ఆక్సిజను లేకపోయినట్లయితే, సూర్యుని నుండి వచ్చే అతినీల లోహిత కిరణాల నాపేందుకు ఓజోను గానీ మరేదీగానీ ఉండదు. నీలలోహిత కిరణాలు పరమాణువుల రసాయనక కలయికకు అంతే హాని కలిగిస్తాయి. భూమిపి ఆదిమ మృత పరమాణు సముదాయం లేదని ఈ రెండు అంశాల ద్వారా తెలుస్తుంది. కనుక పరమాణువులతోను కాలంతోను పని లేకుండా జీవం ఉద్భవించి యుంటే, ఇలా జరగదానికి సహజమైన వివరణ లేదని మనం తెలుసుకోవాలి. ఇదొక అద్భుత కార్యమై ఉండాలి.

డా. జాస్ ఆంకర్ బర్గ్: : అంటే దేవుడు మనిషిని సృష్టించాడు, కానీ ఈ సంగతిని ఒప్పుకోకూడదనుకున్న శాస్త్రజ్ఞులు, జీవం మరో స్థలం నుండి వచ్చిందని వెతికారు. ఆకాశంలోనూ గ్రహాలలోను వెతకడం ప్రారంభించారు. అందుకే ఇది వార్తల్లో అధికంగా వస్తున్నది. ఔను కదా?.

డా. హ్యూగ్ రాస్ నిజమే. వారు దేవుని నమ్మకపోతే, దేవుడు లేని జీవపు కారణాన్ని చెప్పలేకపోతే, ఎక్కడో వెలుపలి రోదసిలో జీవం ఉద్భవించి, ఆ తరువాత భూమికి తరలించ బడిందని వారు చెబుతారు.

డా. జాస్ ఆంకర్ బర్గ్:	:	సరే, దీన్ని గురించి కొన్ని దృశ్యాలను చూద్దాం అందరూ గమనించాలి.

"సృష్టివైపుకు ప్రయాణం" దృశ్యం.

అనౌన్సర్:	అతి పరమాణు సముదాయంలేని పరిస్థితులలో, శాస్త్రజ్ఞులు జీవమెలా మొదలైందో కనుగొనేందుకు ఆకాశంవైపు చూస్తున్నారు. అద్భుత కారణాల కోసం కాక, జీవపు విత్తనాల్ని ఆ భూమిపై నాటిన ఇతర కారణాల కొరకు ఈ శాస్త్రజ్ఞులు వెతుకుతున్నారు. మన ప్రక్కన గ్రహాలలో జీవం ఉద్భవించి, ఆతరువాత అది భూమికి తరలించబడి ఉంటుందా? దీనికి మద్దతుకోసం పలువురు శాస్త్రజ్ఞులు ఇతర గ్రహాలను వెతుకుతున్నారు.

ఒకవేళ ప్రక్కనున్న గ్రహంపై జీవం కనబడినా, అదేక్కదనుంచి వచ్చి యుంటుంది? ప్రకనున్న గ్రహంపై మనం కనుగొన్న జీవం, భూమిపై నుండి అవతలికి వెళ్ళిన జీవం కాదని కచ్చితంగా ఎలా తెలుస్తుంది? భూమి జీవంతో పొంగి పోర్లుతున్నది. కొద్దికాలం తరువాత ఈ భూమి జీవరాసుల్ని మనం మర్సు గ్రహంలో కనుగొనబోతున్నాము. అక్కడ, సహజ విధానంలో జీవం ఉద్భవించిందని పలువురు శాస్త్రజ్ఞులు తప్పకుండా చెబుతారు.

ఐతే ఈ జీవం భూమిపై నుండి వచ్చిందని నిరూపించే చిన్న పరీక్షావిదానం యున్నది. DNA అంతటికీ, దాని రూపానికి సంక్లిష్టమైన ఒక క్రమం ఉన్నది. ప్రతీ జీవినుంది దానిముస్దున్న జీవికి ఇది అందించ బడుతుంటుంది. మర్సులో మిగిలిన జీవుల అవశేషాల DNAతో భూమిపైని జీవుల DNAలు కలిపినట్లయితే, మర్సులో మిగిలిన జీవం ఏదోలా భూమికి చేరిందని అనుకోవడమే, హేతుబద్ధం. అష్టరోయిడులు, తోకచుక్కలు

మార్సును డీకొని రాళ్ళను భూమిక పంపిస్తున్నట్లుగా భూమి గ్రహాలను డీకొని రాళ్ళను మర్సు గ్రహానికి సౌరమండలానికి పంపిస్తుంటుంది.

భూమి జీవుల అవశేషాల్ని కనుగొనేందుకు మర్సు గ్రాహం అత్యదికముగా పనికి వస్తుంది, దీనిలో మనుగడకు కావాల్సిన వాతావరణం లేదు. ఆకర్షణ బలహీనంగా ఉన్నందున, మార్సు ఉపరితలంపై పడిన ఒక చుక్కనీరు ఒక్క సెకనులో ఆవిరై పోతుంది. ఉష్ణ కిరణాలు తుఫానులు, పరిభ్రమణ ఇరుసులో అస్థిరత, అంటార్కిటికా శీతాకాలం కన్నా తక్కువైన గడ్డకట్టించే శీతలం వలన జీవం అక్కడ ఎక్కువసేపు బ్రతకలేదు. బిలియనుల ఏళ్ళ క్రితం మార్సు మరింత వెచ్చగా, తడిగా యున్నందున, దానిలోంచి జీవం ఉద్భవించిందని శాస్త్రజ్ఞులు తలంచ సాగారు. ఐతే, మార్సులోని ఆదిమ వాతావరణం భూమికన్నా చాలా కటినంగా ఉండేది. కనుక సహజంగానే అక్కడ జీవం ఉద్భవించడం అసాధ్యమయ్యింది.

డా. జాస్ ఆంకర్ బర్గ్: : మరి, హూగ్ ఈ చిత్రంలో ఒక చక్కని అంశం యున్నది, నేను వార్తలు చూసిన ప్రతీసారీ, పలువురు శాస్త్రజ్ఞులు, "మేము మార్సులో నీటిని కనుగోన్నామనీ, ఈ గ్రహంలో లేదా మరో గ్రహంలో నీటిని కనుగున్నామనీ చెప్పడం చూస్తున్నాను". జగత్తులోని అనేక గ్రహాలలో నీరు దొరికే అవకాశమున్నదని చెబుతున్నారు. అక్కడ నీల్లున్నాయంటే, జీవం కూడా ఉంది యున్త్రుందనీ, అది భూమికి చేరుకొని యున్నుందనీ తలుస్తున్నారు. ఐతే జగత్తులో నీరు విస్తారంగా యున్ననూ ఆ నీటిని కనుగొనే అవకాశం చాలాతక్కువనీ, జీవానికి నీటి కంటే మించిన అనేక మూల పదార్థాలు కావాలని మీరిక్కడ చెబుతున్నారు.

డా. హాగ్ రాస్ నిజానికి జీవానికి నీరు ప్రధానం. ఐతే అదొక్కటి మాత్రం ఉంటె చాలదు. NASA తో అంగీకరిస్తున్నాను మన పాలపుంతలో నీరుండెందుకు అవకాశమున్న పది బిలియనుల గ్రహాలను మనం కనుగొన గలము. ఐతే జీవమున్డెన్దుకు గ్రహములో ఉండాల్సిన 800 గునలక్షనాలలో నీరు ఒకటి. నిజానికి

ఇప్పుడు మనం నీరు ఉన్న అనేక గ్రహాలను రోదసిలో కనుగొంటున్నాము. ఐతే వాటిలో నీరు అత్యదికంగా ఉన్నది. నీరు మీరన్నట్లుగా, విశ్వంలో త్ృత అధిక మోతాదులో ఉన్న పరమాణువు. మేమిప్పుడు కనుగొంటున్న భూమిని పోలిన గ్రహాలలో, భూమితో పోలిస్తే ఇదొందల నుండి వెయ్యి రెట్లు అధిక మోతాదులో నీరున్నది. కనుక ఖండములనేవి ఇకపై ఏర్పడే అవకాశంలేదు. ఇది ఇక ఉన్నత జీవం లేకుండా శాశ్వత జల ప్రపంచంలా నిలిచి యుంటుంది.

డా. జాస్ ఆంకర్ బర్గ్: : దేవుడు మన విశ్వాన్నీ, భూమినీ, నక్ష్యత్రమండలాన్ని అద్భుత రీతిలో రూపొందించాడని సైన్సు మనకు చూపిస్తున్నది. తర్వాతి వారం సూర్య, చంద్ర, నక్ర్యాలను గురించి, దేవుడు వాటిలో చేసిన క్రియల్ని గురించి చర్చిస్తాం. ఇక్కడ ముఖ్యాంశానికి వెళ్దాం. ప్రజలకు గ్రహాల గునలక్షనాలను చూపించాము గనుక, ఇక్కడ ఏదో జరుగుతున్నదని శాస్త్రజ్ఞులు చెబుతున్నారని ప్రజలు తలంచవచ్చు. ఈ సంఖ్యలతో ఏదో  కలుస్తున్నదనుకో వచ్చు. అన్నిటిలో ఒక రూపకల్పన యున్నది. ఆ రూపశిల్పిని గురించీ, సృష్టికర్తను గురించీ ఈ పరిశోదనలు తెలుపుతున్నాయి. మీ డాక్యుమెంటరీలో నుండి  శాస్త్రజ్ఞులు కనుగొన్న కొన్ని ముఖ్యమైన సంగతులను ఇప్పుడు చూపించాలనుకుంటున్నాను. వీరిలో కొందరు నాస్తికులే కానీ, వీరే దేవుని గురించిన ఈ సంగతుల్ని చెబుతున్నారు. తర్వాత దీన్ని మీరు వివరించాలి. గమనించండి.

## "సృష్టివైపుకు ప్రయాణం" దృశ్యం.

అనౌన్సర్: మనుష్యుల కొరకు ఈ మొత్తం జగత్తు జాగ్రత్తగా రూపొందించబడిందనీ శాస్త్రజ్ఞులు చెబుతున్న మాటకు మనము ఎలా స్పందించాలి? ఇదంతా కేవలం యాధృచ్ఛికంగా జరిగిందనీ మనం చెప్పవచ్చు. ఐతే పలువురు ఖగోళ శాస్త్రజ్ఞులకు ఈ జవాబులు తృప్తికరంగా లేవు. ఇదంతా ఒక సంకల్పంతో చేయబడిందని స్పష్టంగా తెలుస్తున్నది.

ఇక్కడ జగత్తు యొక్క కారణాన్ని మనం చూస్తున్నాం, దీన్ని అస్తిత్వమని కొందరు శాస్త్రవేత్త లంటున్నారు. జగత్తు ప్రారంభాన్ని గురించి కొందరు ముఖ్య శాస్త్రవేత్తలు చెబుతున్న మాటలు వినండి.

శాస్త్రజ్ఞుడైన పాల్ డవీస్ నాస్తిక వాదాన్ని వదిలి, "భౌతిక శాస్త్ర సిద్ధాంతాలు ఎంతో జ్ఞానయుక్తమైన రూపకల్పనలోనుండి వచ్చినట్లుగా కనిపిస్తున్నాయని" ఆయన చెబుతున్నాడు. "దీని వెనుక ఏదో జరుగుతున్న దనేందుకు బలమైన సాక్ష్యాదారాలున్నాయన్నది. విశ్వాన్ని నిర్మించేందుకు ఎవరో ప్రకృతిని జాగ్రత్తగా శృతి చేసినట్లు అనిపిస్తున్నది. ఈ రూపకల్పన మతిభ్రమణ కలిగిస్తున్నది" అని ఆయన సాక్ష్యమిస్తున్నారు.

విశ్వ నేపద్యపు కిరణాలను కనుగొని, ప్రకృతి శాస్త్రంలో మరొకరితో నోబెలు బహుమతి పంచుకున్న ఆర్నో పెంజియాస్ మాట్లాడుతూ, "ఖగోళ శాస్త్రం మనల్ని ఒక ప్రత్యేకాంశానికి నడిపిస్తున్నది. శూన్యంలోంచి వచ్చిన విశ్వం వద్దకు- జీవులు మనుగడకు కావాల్సిన సున్నితమైన పరిస్థితులున్న జగత్తుకు- అంతర్గతముగా అద్భుతమైన, అసాధారణమైన పరిస్థితులున్న జగత్తుకు ఇది నడిపిస్తుందని" చెబుతున్నాడు.

చివరిగా, స్టీఫెన్ హాకింగ్, "మనలాంటి మనుష్యుల్ని సృష్టించడానికి దేవుడు చేసిన పని అని చెప్పడం కాక మరెందుకు విశ్వం ఈ విదంగా ప్రారంభమయ్యిందో వివరించి చెప్పడం కష్టం" అంటున్నాడు.

ఈ జగత్తును సృష్టించిన వ్యక్తి సమస్త రోదసికీ కాలానికి మూల పదార్థాలకు, శక్తికీ ఆకాశానికీ యజమాని అయ్యుండాలి. ఇతడు రోదసి కాలముల పరిమాణముల కొలతలను నిర్ణయించే శక్తి గలవాడై యుండాలి, అస్నాఖ్యాకమైన రోదసి గుణలక్షణాలను శృతి చేయగలిగి ఉండాలి. ఇప్పటికి రెండొందల లక్షణాలను మనం గుర్తించాం. ఇప్పటి వరకు శాస్త్రజ్ఞులు కనుగొన్న ఈ గుణలక్షణాలన్నీ ఒక క్రమం లేకుండా కలుసుకోవడం

దాదాపు అసాధ్యం. ఈ అవకాశం ఎంత తక్కువగా ఉన్నదంటే, గణాంకాలలో చెబితే, ఇది అసాధ్యమే. కొత్త శాస్త్రీయ అంశాల్ని కనుగొంటున్న కొద్దీ ఈ అవకాశం మరింతగా తగ్గిపోతున్నది.

రూపకల్పనలో ఇలాంటి ప్రత్యేకతను బట్టి ఈ శక్తికి అద్భుతమైన సృజనాత్మకత, జ్ఞానం, శక్తి ప్రేమలు మానవులకు మించిన స్థాయిలో ఉన్నాయని మనం గ్రహించాలి. ఆయన పాలపుంత నక్ష్యాత్రమండలాన్ని, రోదసినీ, భూగ్రహాన్ని నియంత్రిస్తూ, ఈ చిన్న స్థలంలో మన అల్ప జీవిత కాలంలో మన శారీరక, ఆత్మీయ జీవితాల్ని కలుపుతున్నాడు.

డా. జాస్ ఆంకర్ బర్గ్: : హూగ్, గతంలో ఈ మోవీని తీసినప్పుడు, విశ్వంలో శృతిచేయబడిన రెండొందల లక్షణాల్ని గమనించాం. ఇప్పుడు 850 లక్షణాలు. కొద్ది ఏళ్ళ క్రితం శాస్త్రజ్ఞులు దాన్ని చూసి నమ్మితే, ఇప్పుడు 850 ని చూసి వాళ్ళు యేమని చెప్పాలి? వారికి ఇది దేవునిపై నమ్మకం కలిగిస్తుందా?

డా. హ్యూగ్ రాస్ మరి, ఈ సాఖ్యాదారాలు ఆధునిక ఖగోళ శాస్త్ర పరిశోదనల్లో నెలనెలకు లక్షలాది రెట్లుగా బలం పుంజుకుంటున్నాయి. నమ్మని వారికి మనం , "ఈ రోజు నమ్మకం లేకుంటే ఒక్క నెల ఆగండి సాక్ష్యాలు నాటకీయంగా మరింత బలపడిపోతాయి. క్రీస్తు సత్యాన్ని అంగీకరించే సంగతిని మీరిక తీవ్రంగా ఆలోచించాలి" అని చెప్పవచ్చు.

డా. జాస్ ఆంకర్ బర్గ్: : ప్రియులారా ఈ దారవాహిక ద్వారా బైబిలు సత్యాన్ని చూపిస్తున్నాదని మేము చెప్పదలిచాము. ఇలాంటి సమాచారాన్ని అందించే పవిత్ర గ్రంధం ప్రపంచంలో ఇదొక్కటే. వచ్చేవారం చర్చ కొనసాగిద్దాం. సూర్య, చెంద్ర నక్ష్యత్రాలను పరిశీలిద్దాం. మేము అందించే సమాచారం ఎంత అద్భుతమైనదంటే మీరు దాన్ని తప్పక చూడాలి. వచ్చేవారం తప్పక కలవండి.

*****

**మా మరిన్ని టీవీ ప్రోగ్రామల్ని  చూసేందుకు ఉచిత  John Ankerberg Show App చెసుకొండి**

**"యేసు క్రీస్తును అంగీకరించడానికి ప్రార్థించు" @ JAshow.org ను**

**ద జాన్ ఆంకర్ బర్గ్ షో**

**పోస్ట్ బాక్స్ 8977**

**చట్టనూగా, TN 37414 అమెరికా.**

**మా వెబ్ సైట్: JAshow.org**